జగనన్నను సీఎంగా చేసుకుందాం

రొద్దం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేద్దామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ అన్నారు. గురువారం శ్యాపురంలోని పాతప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పర్యటన ప్రారంభించారు. శ్యాపురం, కంబాలపల్లి, బీదానిపల్లి, కంచిసముద్రం, కోగిర, ఎల్‌జీబీనగర్, బొక్సంపల్లి, తురకలాపట్నం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాయకులంతా ఒకతాటిపై నడిచి వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని చెప్పారు. జగనన్న న్యాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. టీడీపీ చెప్పే తప్పుడు మాటలను నమ్మి ఎవ్వరూ మోసపోద్దన్నారు. అనంతరం పంట పొలాల్లో వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతులు, కూలీలను కలిశారు. రైతు భరోసా అందుతోందా? ఏమైనా సమస్యలున్నాయా అని ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, జెడ్పీటీసీ పద్మావతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, ఎంపీటీసీ రమేష్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, రొద్దం, కలిపి సింగిల్ విండో చైర్మన్లు లక్ష్మీనారాయణరెడ్డి, కేపీ శ్రీనివాసులు, మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, ముఖ్య నాయకులు అక్కులప్ప, ఎస్ నారాయణరెడ్డి, సి.నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


రైతులు, కూలీలను ఆప్యాయంగా పలకరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

● ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: మడకశిర నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అడ్డా అని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లాలో గురువారం నియోజకవర్గ స్థాయి వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలోనే జరగనున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. వైఎస్ జగన్ సీఎం అయితేనే ఏపీకి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి బలమైన క్యాడర్ ఉందన్నారు. బలమైన క్యాడర్‌తోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించామన్నారు. సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేస్తే గెలుపు సులభంగా ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి మడకశిరలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, రొళ్ల జెడ్పీటీసీ అనంతరాజు, ఎంపీపీలు కవిత, ఈరన్న, రాధమ్మ, డైరెక్టర్లు వేణు, నాగరాజ గౌడ్, నాగన్న, చిక్కన్న, రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్లు రామిరెడ్డి, చిక్కన్న, చంద్రప్ప, మండల కన్వీనర్లు త్రిలోక్, రామిరెడ్డి, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, జేసీఎస్ కన్వీనర్లు విక్రమ్, శ్రీనివాసరెడ్డి, నాగేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

పావగడ: దొమ్మతమరి గ్రామ సమీపంలోని చెరువు కట్ట వద్ద గురువారం రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మడకశిర మండలం ఆర్ అనంతపురం గ్రామానికి చెందిన ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. దొమ్మతమరి గ్రామం నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్తున్న యువకుడిని ఎదురుగా వస్తున్న మరో బైకు ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ గురునాథ్ తెలిపారు.

‘పురం’ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

● మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి


హిందూపురం: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

హిందూపురం: నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. హిందూపురం పర్యటనలో భాగంగా గురువారం రాత్రి స్థానిక ఈడిగ ప్యాలెస్‌లో పట్టణ ప్రజా, కార్మిక సంఘాలు, పుర ప్రముఖులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హిందూపురంలో ఏళ్ల తరబడి ఒకే పార్టీ గెలుస్తోంది. గెలుపొందిన ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడుతూ వస్తోందన్నారు. పురం అభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా సానుకూలంగా ఉన్నారని తెలిపారు. పురం రూపురేఖలు మారబోతున్నాయని చెప్పారు. జిల్లా మంత్రిగా ఇతర జిల్లాల బాధ్యతలు అప్పగించినా సీఎంతో ప్రత్యేకంగా మాట్లాడి సత్యసాయి జిల్లా అభివృద్ధి బాధ్యతలు తీసుకుంటానన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ సమన్వయకర్త టిఎన్.దీపిక, పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నానని చెప్పారు. అనంతరం పుర ప్రముఖులు, కుల సంఘాల నాయకులు తదితరులు పలు వినతిప్రతాలు అందించారు. కార్యక్రమంలో సమావేశ నిర్వాహణ కర్తలు లైఫ్‌వరల్డ్ చారిటబుల్‌ట్రస్టు కన్వీనర్ ఉదయ్ కుమార్, ఎస్‌డీజీఎస్ కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్రకుమార్, మనోజ్, శ్రీరాములు, చైతన్య గంగిరెడ్డి, కులసంఘాల నాయకులు, హిందూపురం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ, పార్లమెంట్ సమన్వయకర్తలు టిఎన్.దీపిక, శాంతమ్మ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషి చేయాలి

మడకశిర: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు మడకశిర అసెంబ్లీ నియోజకవర్గం నుంచే ప్రారంభం కావాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు. గురువారం హిందూపురంలో మంత్రిని మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీని గెలిపించాలని మంత్రి సూచించారు. అదే విధంగా హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మను కూడా ఎమ్మెల్యేతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు కలిశారు. త్వరలోనే మడకశిర ప్రాంతంలో ఆమె పర్యటిస్తారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనంతరాజు, ఎంపీపీలు ఈరన్న, రాధమ్మ, కవిత, మండల కన్వీనర్లు రామిరెడ్డి, త్రిలోక్ జేసీఎస్ కన్వీనర్లు శ్రీనివాసరెడ్డి, విక్రమ్, డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు బస్సు ప్రారంభం

లేపాక్షి: మండల కేంద్రంలోని బస్టాండు వద్ద గురువారం మధ్యాహ్నం పల్లె వెలుగు బస్సు సర్వీసును రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో డీపీటీఓ మధుసూదన్, అసిస్టెంట్ మేనేజర్ హంపన్న, కంట్రోలర్ భాషా పాల్గొన్నారు. అంతకుముందు మండలానికి విచ్చేసిన మంత్రిని ఎంపీపీ వెంకటరత్నమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, సర్పంచులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కోడిపల్లిలో వీరమరణం పొందిన వీరజాన్ చంద్రశేఖర్‌రెడ్డి విగ్రహానికి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త శాంతమ్మ పంచాయతీల్లో పర్యటించారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి

గోరంట్ల: పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీచరణ్ కోరారు. గురువారం మండలంలోని వానవోలు, కొలిమిపల్లి, గుంటిపల్లి తండా, గుంటిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ప్రజలు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకెళ్లారు. పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్‌లక్ష్మీనరసప్ప, టౌన్ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పాలే జయరాంనాయక్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, వానవోలు సర్పంచ్ శ్రీరాములు, ఉపసర్పంచ్ బాబు, వానవోలు సహకార సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ రాఘవేంద్ర, నాయకులు భాస్కర రెడ్డి, ఓబుళరెడ్డి, రమణనాయక్, అంజినాయక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.


పథకాలను వివరిస్తున్న నాయకుడు శ్రీచరణ్

అధిక ధరలకు టికెట్ల విక్రయాలు

పెనుకొండ: పట్టణంలోని వెంకటేశ్వర టాకీస్ వద్ద గురువారం రాత్రి పలువురు మహేష్‌బాబు అభిమానులు థియేటర్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. గుంటూరు కారం సినిమా శుక్రవారం రిలీజ్ కానుంది. ముందస్తుగా టికెట్ల కోసం వెళ్లిన నాగిరెడ్డి మరికొందరు కొందరు అభిమానులకు టికెట్ ధర రూ.300 అని చెప్పడంతో థియేటర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలకు నచ్చజెప్పారు.

వైఎస్ జగన్‌తోనే సామాజిక న్యాయం


హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శాంతను సన్మానిస్తున్న దృశ్యం

మడకశిర: వాల్మీకులు వైఎస్సార్‌సీపీకి అండగా ఉండాలని హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శాంతమ్మ కోరారు. బుధవారం రాత్రి పట్టణంలోని వాల్మీకి సంఘం నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వాల్మీకుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. రాజకీయంగా కూడా వాల్మీకులకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. వాల్మీకుల సంక్షేమానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. చంద్రబాబు బీసీలను రాజకీయంగా వాడుకుని వదిలేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వాల్మీకులు వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, వాల్మీకి సంఘం అధ్యక్షుడు మోహన్ కుమార్, వాల్మీకి సంఘం నాయకులు పుట్టకామప్ప, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రం దాటిన వలంటీర్ సేవలు

● బెంగళూరు వెళ్లి పింఛన్ అందజేత

హిందూపురం టౌన్: పట్టణంలోని బాపూజీ నగర్ సచివాలయ పరిధిలో వలంటీర్ అమల గురువారం బెంగళూరు వెళ్లి ఓ వృద్ధుడికి పింఛన్ అందజేసింది. వివరాలు.. 31వ వార్డు ఓల్డ్ హస్నాబాద్‌కు చెందిన పింఛన్‌దారుడు షఫీవుల్లా అనారోగ్యంతో బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ అమల గురువారం తన సొంత ఖర్చులతో బెంగళూరుకు వెళ్లి పింఛన్ సొమ్మును వృద్ధుడికి అందజేసింది. ఈ సందర్భంగా వలంటీర్‌ను వృద్ధుడితో పాటు, కుటుంబ సభ్యులు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్

వడ్డే ఓబన్నకు నివాళి

సోమందేపల్లి/చిలమత్తూరు/అమరాపురం: స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని గురువారం సోమందేపల్లి, చిలమత్తూరు, అమరాపురం మండలాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఓబన్న సేవలను కొనియాడుతూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు సూరి, శివన్న, శ్రీనివాసులు, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.


సోమందేపల్లిలో ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


ఉరకలేస్తున్న క్రీడోత్సాహం


పరిగిలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

అగళి/పెనుకొండ/చిలమత్తూరు/మడకశిరరూరల్/పరిగి/గుడిబండ/రొళ్ల: మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లోని మండలాల్లో గురువారం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు జోరుగా జరిగాయి. వాలీబాల్, షటిల్, బాడ్మింటన్, క్రికెట్ తదితర పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ చాటిన జట్లు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటాయని అధికారులు తెలిపారు.

రూ.10 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

హిందూపురం: పోస్టల్ బీమా ద్వారా ప్రమాద బీమా సహాయం రూ.10 లక్షల మొదటి క్లెయిమ్ హిందూపూర్ డివిజన్‌లో పరిష్కారం అయ్యిందని పోస్టల్ సూపరింటెండెంట్ రమా శంకర్ తెలిపారు. రూ.399 బీమా సదుపాయాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో హెడ్ పోస్ట్‌మాస్టర్ మార్కండేయులు, ఐపీపీబీ చీఫ్ మేనేజర్ సునీల్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ మల్లికార్జున, కృష్ణ, కళ్యాణ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టల్ బీమా చెక్కు అందజేస్తున్న దృశ్యం

కేబుల్ చోరీ

మడకశిరరూరల్: మండలంలోని మెళవాయి, గుండుమల పంచాయతీల్లో వ్యవసాయ, వాటర్‌స్కీమ్ బోర్లకు అమర్చిన కేబుల్‌ను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. దాదాపు 10 బోర్ల వద్ద స్టార్టర్లకు అమర్చిన కేబుల్‌ను ఎత్తుకెళ్లారని రైతులు తెలిపారు. గుర్తు తెలియని దొంగలపై నిఘా పెట్టి చోరీలు జరుగకుండా చూడాలని పోలీసులను కోరారు.

నేడు సామాజిక తనిఖీపై బహిరంగ సభ

రొళ్ల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు 17వ విడత సామాజిక తనిఖీపై బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆజాద్, ఏపీఓ ఓబుళప్ప గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.











అభివృద్ధి పథంలో పురం

హిందూపురం పట్టణం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోంది. గతంలో విద్య, వైద్య కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. కాలక్రమేణ పురంలో కార్పొరేట్ ఆస్పత్రులు ఏర్పాటయ్యాయి. అన్ని వసతులతో కూడిన ల్యాబ్‌లు ఉండటంతో వైద్య పరీక్షలు సులభతరం అవుతున్నాయి. సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయి. ఫలితంగా వైద్య పరీక్షల కోసం ప్రజలు తరలివెళ్తున్నారు. ఇక గతంలో పోలిస్తే పట్టణంలో హోటల్స్ కూడా పెద్ద సంఖ్యలో వెలిశాయి. వీధుల్లో పెద్ద ఎత్తున స్ట్రీట్ ఫుడ్ దుకాణాలు ఏర్పాటయ్యాయి. సాయంత్రం వేళల్లో స్ట్రీట్ ఫుడ్ ఆస్వాదించేందుకు ప్రజలు ఉత్సాహం చూపిస్తున్నారు. ముఖ్యంగా హిందూపురంలోని ముద్దిరెడ్డిపల్లి ప్రాంతం పట్టుచీరలు, పట్టు వస్త్రాలకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ నాణ్యమైన పట్టు వస్త్రాల తయారీ విక్రయాలు సాగుతాయి. పురం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు

పరిగి: మండలంలోని శ్రీరంగరాజుపల్లిలో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో పాటూ స్పెషలిస్టుల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు వైద్య శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. వివిధ వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మేరకు శస్త్ర చికిత్సలకు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రేపు మెళవాయి ప్రాథమికోన్నత పాఠశాలలో..

మడకశిరరూరల్: మండల పరిధిలోని మెళవాయి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం కదిరేపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ రంగనాథ్ తెలిపారు. వివిధ వ్యాధులకు వైద్య చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఉచితంగా కళ్లద్దాలు అందిస్తారని పేర్కొన్నారు.

విధుల్లో చేరిన మున్సిపల్ కార్మికులు

మడకశిర: మున్సిపాలిటీ పరిధిలోని కార్మికులు గురువారం విధుల్లో చేరారు. ప్రభుత్వం తమ డిమాండ్ల పరిష్కారానికి సానుకూలంగా స్పందించడంతో మున్సిపల్ కార్మికులు సమ్మె విరమించారు. కార్మికుల సమ్మెతో మున్సిపాలిటీ పరిధిలో కొన్ని రోజులుగా పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని కార్మికులు తొలగించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తమ సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు రావడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. పట్టణ వ్యాప్తంగా పరిశుభ్రత పనులను ముమ్మరం చేసినట్లు తెలిపారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

మడకశిర: విజయవాడలో ఈనెల 19న జరగనున్న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వక్తలు కోరారు. గురువారం కొత్త ఎస్సీ కాలనీ వార్డు సచివాలయం పరిధిలో అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి సచివాలయం నుంచి ఐదుగురు చొప్పున విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నజీర్, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, నాయకులు జయరాజు, కౌన్సిలర్ దాసప్ప, ఈశ్వర్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, చిన్నప్పరెడ్డి, నర్సిరెడ్డి, నవీన్, చిరు, రాజు పాల్గొన్నారు.









